
RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే
దిన పత్రిక




ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 183
బుధవారం, జూన్ 17, 2026 , పేజీలు - 4 వెల : 2/-

# రైతు వేదికల్లో
## 7 రకాల సన్నవడ్ల విత్తనాలు, యూరియా..

### సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

**హైదరాబాద్, జూన్16:** రైతు వేదికల్లో సన్న వడ్ల విత్తనాలను అందుబాటులో ఉంచాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. యాప్‌లలో బుక్ చేసుకున్న యూరియాను కూడా రైతు వేదికల్లోనే అన్నదాతలకు అందించాలని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే 7 రకాల సన్న వడ్లను రైతులకు సబ్సిడీపై అందించాలని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. వరి సాగు చేసే రైతుల వివరాలను అధికారులు తప్పకుండా సేకరించాలని వెల్లడించారు.తెలంగాణలో వానాకాలం వరిసాగుకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి .. హైదరాబాద్ ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ క్రమంలోనే ఈ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా వరి సాగుపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. తెలంగాణలో ధాన్యం దిగుబడిపైన వ్యవసాయ శాఖకు పూర్తిగా అవగాహన ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గ్రామాల్లోని రైతు వేదికలో విత్తనాలు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు.ఈ క్రమంలోనే రాష్ట్రవ్యాప్తంగా సన్న వడ్లు పండించే అన్నదాతల వివరాలను సేకరించాలని వ్యవసాయ శాఖకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులకు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. రైతులకు బోనస్ ఇచ్చే 7 రకాల సన్న వడ్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రైతులకు 7 రకాల సన్న వడ్లను సబ్సిడీపైన ఇవ్వాలని పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో ప్రారంభించిన స్పష్టం చేశారు.



## జీ7 సమ్మిట్‌కి హాజరుకానున్న మోదీ..
### ప్రపంచ నేతలతో కీలక భేటీ



**న్యూఢిల్లీ, జూన్16:**ఫ్రాన్స్ వేదికగా జరగనున్న జీ 7 సమ్మిట్‌లో ఈ రోజు ప్రధాని మోదీ హాజరుకానున్నారు. ఇప్పటికే ఎవియన్ నగరానికి చేరుకున్న మోదీకి ఫ్రాన్స్ అధ్యక్షుడు సాదర స్వాగతం పలికారు. ఈ సదస్సులో పాల్గొననున్న మోదీ.. ఆ తర్వాత ప్రపంచ నేతలతో భేటీ కానున్నారు. కెనడా, బ్రిటన్ ప్రధానులతో పాటు యూఏఈ అధ్యక్షుడితో సమావేశం కానున్నారు. అనంతరం ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇచ్చే డిన్నర్‌కు హాజరవుతారు. జూన్ 17న ట్రంప్‌తో కీలక భేటీలో పాల్గొంటారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఫ్రాన్స్‌లోని ఎవియన్ నగరానికి మంగళవారం చేరుకున్నారు. జీ 7 సదస్సుకు ఇవాళ ఆయన హాజరుకానున్నారు. ఈ సదస్సు కోసం విదేశీ పర్యటన చేపట్టిన ఆయన ఇప్పటికే ఫ్రాన్స్‌తో పాటు స్లోవేకియాలో పర్యటించారు. ఇక ఆయన విదేశీ పర్యటనలో చివరి రోజు భాగంగా జీ 7 సదస్సుకు హాజరుకానున్నారు. ఎవియన్ నగరానికి చేరుకున్న మోదీకి ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రోన్ స్వాగతం పలికారు.జీ7 సదస్సులో భాగంగా కొత్త భాగస్వామ్యాలు - అంతర్జాతీయ ఐక్యత పునర్నిర్మాణం అనే అంశంపై జరిగే వర్కింగ్ సెషన్‌లో మోదీ పాల్గొననున్నారు. ఈ సమావేశంలో జీ 7 నాయకులతో పాటు భాగస్వామ్య దేశాలు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు కూడా పాల్గొంటారు. ప్రపంచ ఆర్థిక సవాళ్లు, అంతర్జాతీయ సహకారం బలోపేతం, సుస్థిర అభివృద్ధిపై సాగే ఈ సమావేశంలో ప్రపంచ బ్యాంక్, ఆఫ్రికన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ప్రతినిధులు కూడా పాల్గొంటున్నారు.

## పెండింగ్ బిల్లులు పూర్తిగా చెల్లిస్తాం
### చిన్న కాంట్రాక్టర్లకు డిప్యూటీ సీఎం హామీ



**హైదరాబాద్, జూన్16:** చిన్న కాంట్రాక్టర్లకు ఈ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భరోసా ఇచ్చారు. పెండింగ్ బిల్లులను దశలవారీగా పూర్తిగా చెల్లిస్తామని వారికి హామీ ఇచ్చారు. మంగళవారం హైదరాబాద్ గ్రీన్‌లాండ్స్‌లోని ప్రజాభవన్‌లో భట్టితో బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు భేటీ అయ్యారు. చిన్న కాంట్రాక్టర్ల సమస్యలపై మానవీయ కోణంలో స్పందిస్తామని వారికి ఆయన హామీ ఇచ్చారు. చిన్న కాంట్రాక్టర్ల బకాయిల క్లియరెన్స్‌కు ప్రభుత్వం స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తుందన్నారు.ప్రతినెలా నిరంతరాయంగా బిల్లుల చెల్లింపులు జరుగుతున్నాయని వివరించారు. తమ సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం పట్ల కాంట్రాక్టర్లు హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి కోమటిరెడ్డికి బిల్డర్ అసోసియేషన్ కృతజ్ఞతలు తెలిపింది.

## నాకు సీఎం రేవంత్‌రెడ్డి సర్టిఫికెట్ అవసరం లేదు
### : కిషన్ రెడ్డి

**న్యూఢిల్లీ, జూన్16:** తెలంగాణ అభివృద్ధిపై తమకు చిత్తశుద్ధి ఉందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మెట్రో అంశంలో బీజేపీపై బురదజల్లుతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై ఆయన మండిపడ్డారు. మంగళవారం న్యూఢిల్లీలో మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-1కు కేంద్రం రూ.1250 కోట్లు ఇచ్చిందని గుర్తుచేశారు. దేశంలో మెట్రో రైలు ఫేజ్-2, 3లకు కేంద్రం ఎలా సహకరిస్తోందో.. హైదరాబాద్‌కూ అలాగే సహకారమ ందిస్తోందని చెప్పారు.మెట్రో రైలు ప్రాజెక్ట్ ఆపాలని తానేందుకు చెబుతానంటూ ఈ సందర్భంగా అసహనం వ్యక్తం చేశారు కిషన్‌రెడ్డి. 'నేను వద్దంటే ఎక్కడా ప్రాజెక్టులు ఆగవు. నేనెప్పుడూ తెలంగాణ ప్రయోజనాల కోసమే పని చేశాను. తెలంగాణలో కేంద్రం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోంది. ఒక లక్షా 75 వేల కోట్ల రూపాయలతో రహదారు లను అభివృద్ధి చేస్తున్నాం. రాష్ట్ర అభివృద్ధి మా బాధ్యత' అని కిషన్ రెడ్డి పునరు ద్ఘాటించారు.తనపై సీఎం రేవంత్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నా రని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ అనాలోచితంగా మాట్లాడుతున్నారన్న ఆయన.. తమకు రేవంత్‌రెడ్డి సర్టిఫికెట్ ఏమీ అవసరం లేదన్నారు. అభివృద్ధి అంశంలో తమకు పాఠాలు నేర్పాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ నేతలకు సూచించారు. తాను సీఎం రేవంత్‌కు కాదని.. ప్రజలకు జవాబుదారీని అని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం కిషన్ రెడ్డి గుర్తు చేశారు.



# రాహుల్ ఓ పెద్ద జోక్,
### రాజకీయ పరిపక్వత లేదు.. డీఎంకే విమర్శల దాడి

**చెన్నై:** లోక్‌సభలో విపక్ష నేత, తమిళనాడులో తమ పార్టీ మాజీ భాగస్వామి రాహుల్ గాంధీ పై డీఎంకే ఘాటు వ్యాఖ్యలు చేసింది. రాహుల్ గాంధీ ఒక పెద్ద జోక్ అంటూ విమర్శించింది. విపక్షాల ఐక్యతను ఆయన దెబ్బతీశారని ఆరోపించింది. అటు ఇండియా కూటమిలో, ఇటు తమిళనాడులో కాంగ్రెస్ పార్టీ రాజకీయ ప్రవర్తనను ప్రశ్నించింది.

తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల అనంతరం డీఎంకేతో పొత్తుకు కాంగ్రెస్ పార్టీ ఉద్వాసన చెప్పి విజయ్ సారథ్యంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే)కు మద్దతు తెలపడంపై డీఎంకే ఐటీ విభాగం సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో విమర్శలు గుప్పించింది. 'రాజకీయ ఉనికి కోసం కాంగ్రెస్ పోరాడుతున్న సమయంలో మేము వారిని భుజంపై పెట్టుకుని మోసాం. కానీ కొత్త బొమ్మ రాగానే వారు మాకు హ్యాండ్ ఇచ్చి వెళ్లిపోయారు' అని రాసుకొచ్చింది. రాహుల్‌ను ఒక పెద్ద జోక్‌గా అభివర్ణించింది.విరుచుకుపడిన మురసోలి..డీఎంకే అధికారిక పత్రిక 'మురసోలి' సైతం తమ సంపాదకీయంలో రాహుల్‌పై విరుచుకుపడింది. ఇటీవల జరిగిన ఇండియా కూటమి సమావేశంలో రాహుల్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, విపక్ష పార్టీల్లో చీలికలు తలెత్తడానికి ఆయనే కారకుడని ఆరోపించింది. విపక్షాల ఐక్యత గురించి ఉపన్యాసాలు ఇస్తూ పలు రాష్ట్రాల్లో విపక్షాల ఐక్యతను బలహీనపరుస్తున్నది ఎవరని రాహుల్‌ను నిలదీసింది.



#### నిరుద్యోగులను అణగదొక్కడమే ఇందిరమ్మ ప్రజా పాలననా..
## : లాఠీఛార్జ్ పై కేటీఆర్



**హైదరాబాద్:**దిల్‌సుఖ్‌నగర్ లో తమ న్యాయమైన డిమాండ్ల కోసం, ఉద్యోగాల భర్తీ కోసం శాంతియుతంగా ఆందోళన చేస్తున్న నిరుద్యోగ యువతపై, పోలీస్ అభ్యర్థులపై ప్రభుత్వం పోలీసులను ప్రయోగించి లాఠీఛార్జ్ చేయించడాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు.( పజాస్వామ్యబద్ధంగా నిరసన తెలుపుతున్న అభ్యర్థులను వీధుల వెంట వెంటాడి వేటాడటం, అక్రమంగా అరెస్ట్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ అహంకారానికి, నిరంకుశత్వానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. విద్యార్థులను, నిరుద్యోగులను పోలీసులతో అణగదొక్కడమే కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఇందిరమ్మ ప్రజా పాలననా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఇప్పటికే హైదరాబాద్‌తోపాటు అన్ని యూనివర్సిటీల్లో విద్యార్థులు ఉద్యోగుల భర్తీ కోసం నోటిఫికేషన్లు జారీ చేయాలని అనేక రోజులుగా పలు రకాల నిరసన కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.ఎన్నికల ముందు ఒకే ఏడాది రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, ధ్వజమెత్తారు.

#### హైదరాబాద్‌లోని ఒక రోడ్డుకు ట్రంప్ పేరును పెట్టనున్నారు
## త్వరలోనే గూగుల్, మైక్రోసాఫ్ట్ రోడ్లు



**హైదరాబాద్:** హైదరాబాద్‌లోని ఒక రోడ్డుకు ట్రంప్ పేరును పెట్టనున్నారు. ఈ ట్రంప్ రోడ్డును త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిoచనున్నారు. తెలం గాణ, అమెరికాల మధ్య పెరుగుతున్న సంబం ధాలకు గుర్తుగా ఆ రోడ్డుకు ట్రంప్ పేరును పెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసు కుంది. ఇక రానున్న రోజుల్లో హైదరాబాద్‌లో గూగుల్, మైక్రోసాఫ్ట్ సహా పలు కంపెనీల పేర్లతో రోడ్లను ప్రారంభించనున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడిం చాయి. విశ్వనగరంగా ఎదుగు తున్న హైదరాబాద్‌కు అనేక మల్టీ నేషనల్ కంపెనీలు వస్తు న్నాయి. హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టడం మాత్రమే కాకుండా ఇక్కడే తమ ఆఫీసులను ఏర్పాటు చేస్తున్నాయి. గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్ సహా ప్రపంచంలోనే టాప్ కంపెనీలు ఇక్కడ బ్రాంచ్‌లను నెలకొల్పుతున్నాయి. ఈ క్రమంలోనే ఇంటర్నేషనల్ కంపెనీలకు.. తెలంగాణ ప్రభుత్వం భారీగా ప్రోత్సాహకాలు, అవకాశాలు కల్పిస్తోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా హైదరాబాద్‌లోని అమె రికన్ కాన్సులేట్ రోడ్డుకు ట్రంప్ పేరు పెట్టనున్నారు. ఈనెల 23వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి .. ఆ రోడ్డుకు డొనాల్డ్ ట్రంప్ నామకరణం చేయనున్నారు.

# ఏపీ రైతులకు శుభవార్త..
### జూన్ 20న అన్నదాత సుఖీభవ నిధులు విడుదల!


**అమరావతి :** ఏపీలోని రైతులకు ముఖ్య గమనిక. అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు జూన్ 20వ తేదీ విడుదల చేసే అవకాశాలు కనిపి స్తున్నాయి. పీఎం కిసాన్ యోజన 23వ విడత నిధులను జూన్ 20న విడుదల చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఏపీ ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ యోజన కలిపి అమలు చేస్తున్న నేపథ్యంలో జూన్ 20వ తేదీనే డబ్బులు రైతుల బ్యాంకు ఖాతాలలో జమయ్యే అవకాశాలు ఉన్నాయని వార్తలు వస్తున్నాయి. మరోవైపు అన్నదాత సుఖీభవ పథకం తప్పుల సవరణకు కూడా ప్రభుత్వం అవకాశం ఇచ్చింది.రైతులకు శుభవార్త. కేంద్ర ప్రభుత్వం జూన్ 20వ తేదీన పీఎం కిసాన్ యోజన నిధులు విడుదల చేయనుంది. ఏటా మూడుసార్లు నిధులు విడుదల చేస్తున్న కేంద్రం.. జూన్ 20న(శనివారం) పీఎం కిసాన్ యోజన 23వ విడత నిధులు రైతుల బ్యాంక్ ఖాతాలలో జమ చేయనుంది. పీఎం కిసాన్ యోజన కింద రూ.2 వేల చొప్పున మూడు విడతల్లో ఏటా రూ.6000 పెట్టుబడి సాయం అందిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి అన్నదాత సుఖీభవ పథకం, పీఎం కిసాన్ యోజన కలిపి అమలు చేస్తున్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద ఏటా రూ.14 వేలు అందిస్తున్న ఏపీ ప్రభుత్వం.. పీఎం కిసాన్ యోజన సాయం రూ.6000 కలిపి.. అర్హులైన ప్రతి రైతుకు సంవత్సరానికి రూ.20 వేలు బ్యాంక్ ఖాతాలలో జమ చేస్తోంది.ఈ 20 వేల రూపాయల పెట్టుబడి సాయాన్ని మూడు విడతలుగా రైతులకు అందిస్తోంది ఏపీ ప్రభుత్వం. రూ .7000, రూ.7000, రూ.6000 చొప్పున బ్యాంక్ అకౌంట్లలో జమ చేస్తోంది. ఈ ఏడాది మార్చి నెలలో ఒక విడత నిధులు జమ చేయగా.. ఉన్నాయి.



# చేగుంట తాహసిల్దార్ కి వినతి పత్రం అందించిన రైతు సంఘ సభ్యులు

**- తక్షణమే పంట కొనుగోలు డబ్బులు జమ చేయాలని రైతులు రైతు సంఘ సభ్యులు డిమాండ్**





తేది. 16-06-2026.

శ్రీయుత గౌరవనీయులైన తహాశీల్దార్, చేగుంట మండలము గారికి

అర్యా !

విషయము : వరి, మక్కజొన్న, మిర్చి, యసంగి పంట ధాన్యము డబ్బులు గురించి.

ప్రభుత్వము కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులు నేటికి రైతుల ఖాతాలోకి జమ కాలేదు. పంటలకు పెట్టుబడులు, విత్తనాల వ్యవసాయ కూలీలకు రైతులు డబ్బులు చెల్లించవలసి ఉంది. కౌలు రైతులు భూమి యజమానులకు చెల్లించవలసి ఉంది. ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ ప్రకటించినా నేటికి పూర్తి స్థాయిలో రైతుల ఖాతాలోకి జమ కాలేదు. సన్నాల బోనస్ పై రైతులు ఆందోళనలో ఉన్నారు. కావున రైతుల ఖాతాలోకి తక్షణమే పంట కొనుగోలు డబ్బులు జమచేయవలసిందిగా రైతు కూలి సంఘం (ఆర్సీఎస్) డిమాండ్ చేస్తుంది.

కృతజ్ఞతలతో.....

ఇట్లు

ఉమ్మడి మెదక్ జిల్లా
రైతు కూలి సంఘం
జిల్లా కన్వీనర్ -రాష్ట్ర కమిటీ సభ్యులు.
బోనాల స్వామి
ఫోన్ నెం. 9676717966.

**చేగుంట జూన్ 16 మెదక్ టుడే న్యూస్**
చేగుంట తహసిల్దార్ కి వినతి పత్రం అందించిన రైతు సంఘాల సభ్యులు వారు మాట్లాడుతూ వరి, మొక్కజొన్న,యాసంగి, పంట ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులు నేటికీ రైతుల ఖాతాలో జమ చేయలేదు.పంటలకు పెట్టుబడులు వ్యవసాయ కూలీలకు రైతులకు డబ్బులు చెల్లించవలసి ఉంది కౌలు రై తులు భూమి యజమానులకు చెల్లించవలసి ఉంది ప్రభుత్వం సన్నా వడ్ల కు బోనస్ ప్రకటించిన నేటికీ పూర్తిస్థాయిలో రైతుల ఖాతాలోకి జమ కాలేదు,సన్నాల బోనస్ పై రైతులు ఆందోళన ఆందోళనలో ఉన్నారు. కావున రైతుల ఖాతాల్లోకి తక్షణమే పంట కొనుగోలు డబ్బులు జమ చేయాలని రైతులు రైతు కూలి సంఘసభ్యులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా కన్వీనర్ రాష్ట్ర కమిటీ సభ్యుడు బోనాల స్వామి కొలుపులస్వామి సురేష్ పాల్గొన్నారు.

## చేగుంట నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏఈ వెంకట అప్పారెడ్డి



**చేగుంట జూన్ 16 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండలంలోని 33/11కేవీ సబ్ స్టేషన్ లో వర్షాకాలం మరమ్మత్తుల కారణంగా చేగుంట మండలంలోని చందాయిపేట,కాసన్పల్లి సబ్స్టేషన్ల పరిధి లో గల గ్రామాలకు బుధవారం అనగా 17-శీ6-2026 ఉదయం 7గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుందని చేగుంట ఏఈ వెంకటప్ప రెడ్డి తెలపడం జరిగినది దీనికి ప్రజలు సహకరించాలనివారు కోరారు.

# శ్రీవాణి నగర్ కాలనీ నీటి సమస్య పరిష్కారం కోసం ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించిన మాజీ కౌన్సిలర్ పట్లోళ్ల కల్పన ఉపేందర్ రెడ్డి





**అమీన్పూర్, జూన్ 16:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని శ్రీవాణి నగర్ కాలనీలో నెలకొన్న మంజీరా నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ, కాలనీ వాసులతో కలిసి మాజీ కౌన్సిలర్ పట్లోళ్ల కల్పన ఉపేందర్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కాలనీవాసులు తమ ప్రాంతంలో మంజీరా నీటి సరఫరాలో ఎదురవుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. నీటి కొరత వల్ల రోజువారీ అవసరాలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, సమస్యను పరిష్కరించాలని వారు విన్నవించారు.దీనిపై స్పందించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, శ్రీవాణి నగర్ కాలనీలో నీటి సమస్యను పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. తక్షణమే వాటర్ డిపార్ట్మెంట్ అధికారులతో మాట్లాడి, నీటి సరఫరాలో ఉన్న ఆటంకాలను తొలగించి, సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని ఆయన కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పట్లోళ్ల కల్పన ఉపేందర్ రెడ్డితో పాటు శ్రీవాణి నగర్ కాలనీ నివాసితులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.


## జప్తి శివనూర్ శివాలయానికి 101000 రూపాయలు విరాళం,చేగుంట ఉప సర్పంచ్ రఫీ

**చేగుంట జూన్ 16 మెదక్ టుడే న్యూస్**
నార్సింగ్ మండలం జప్తి శివనూర్ గ్రామం లో గల అతి ప్రాచీన దేవాలయం ఐనటువంటి (పుట్టు లింగం)గా గావించబడుతున్న శివాలయం నిర్మాణానికి చేగుంట గ్రామ ఉపసర్పంచ్ మహమ్మద్ రఫీ 101000/- అక్షరాల ఒక లక్ష ఒక్క వేయి రూపాయలు విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో చేగుంట ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ,చేగుంట మాజీ సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్, గ్రామ పెద్దలు పరుశరములు,రాములు, తదితరలు పాలుగొన్నారు



# కృష్ణా రెడ్డిపేటలో అక్రమ నిర్మాణాల జోరు.. టౌన్ ప్లానింగ్ అధికారుల మౌనం వెనుక ఆంతర్యమేమిటి?




**అమీన్‌పూర్, జూన్ 16:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ జీహెచ్ఎంసీ పరిధిలోని కృష్ణా రెడ్డిపేట, దుర్గా నగర్ ప్రాంతంలో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపం, టౌన్ ప్లానింగ్ విభాగంలోని నిర్లక్ష్యం బిల్డర్లకు వరంగా మారుతున్నాయి.

**బిల్డర్ల ధీమా – అధికారుల మౌనం:**
అధికారులను మేనేజ్ చేస్తున్న వైనం: "టౌన్ ప్లానింగ్ అధికారులను కలిస్తే చాలు, ఇంకేమీ అవసరం లేదు.. ఉన్న పర్మిషన్లతోనే ఇష్టమొచ్చినట్లు కట్టుకోవచ్చు" అని బిల్డర్లు బహిరంగంగానే రెచ్చిపోతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**నిబంధనల ఉల్లంఘన:**
కేవలం 'జీ ప్లస్ టు' అనుమతులు ఉంచుకుని, సెట్‌బ్యాక్ నిబంధనలను ఏమాత్రం పట్టించుకోకుండా, అంతకంటే ఎక్కువ అంతస్తులను యథేచ్ఛగా నిర్మిస్తున్నారు.
పాత అనుమతులే ఆయుధాలు: గ్రామ పంచాయతీ కాలంలో తీసుకున్న అనుమతులనే ఆసరాగా చేసుకుని, ప్రస్తుతం ఉన్న టౌన్ ప్లానింగ్ అధికారులతో కుమ్మక్కై నిబంధనలకు విరుద్ధంగా భవనాలను లేపుతున్నారు.

**స్థానికుల ప్రశ్న:**
"చట్టం అందరికీ సమానమే కదా? మరి బిల్డర్ల విషయంలో టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు ఇంతగా మౌనంగా ఉంటున్నారు? వారి అక్రమాలకు పరోక్షంగా మద్దతు ఇస్తున్నారా?" అని స్థానిక కాలనీ వాసులు ప్రశ్నిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే కాలనీలు అస్తవ్యస్తంగా మారుతున్నాయని, గాలి, వెలుతురు కూడా లేని పరిస్థితి నెలకొందని వారు వాపోతున్నారు.

**ప్రభుత్వానికి డిమాండ్:**
వెంటనే ఉన్నతాధికారులు స్పందించి, కృష్ణా రెడ్డిపేటలోని అక్రమ నిర్మాణాలపై సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలను అతిక్రమించిన బిల్డర్లపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, వారిని ప్రోత్సహిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారుల బాధ్యతను కూడా తేల్చాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**చేగుంట జూన్ 16 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండలం పులిమామిడి గ్రామానికి చెందిన గజ్వేల్ అరవింద్ తండ్రి స్వామి,వయసు 20 సం.లు,కులం ముదిరాజ్,వృత్తి ప్రైవేటు జాబు, రోజు మాదిరిగానే తేదీ 15-06-2026 నాడు డ్యూటీకి వెళ్లి తిరిగి అదే రోజు రాత్రి 10:30 గంటలకు తన బైకుపై బయలుదేరి ఇంటికి వెళుతుండగా మార్గ మధ్యలో ఇబ్రహీంపూర్ వడ్డెర కాలనీ వద్ద రోడ్డుపైన ఎలాంటి ఇండికేటర్లు వేయకుండా నిర్లక్షంగా అపి ఉన్న ట్రాక్టర్ కనబడక అట్టి ట్రాక్టర్ కు వెనుకల ఢీకొనగా ముఖానికి తీవ్ర గాయాలై అక్కడికక్కడే చనిపోయినాడు, ఇట్టి విషయములో మృతుని తల్లి గజ్వేల్ రేణుక ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్సై చేతన్ కుమార్ రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినైనది



## ఎండిపోతున్న పొలాలు ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు

**చేగుంట జూన్ 16 మెదక్ టుడే న్యూస్**
చేగుంట పట్టణ కేంద్రంలో,పంటలను కాపాడుకోవడానికి సాగు నీటి సమస్య ఒక ఎత్తు అయితే.. విద్యుత్ సరఫరా మరో ఎత్తు. ప్రస్తుతం వరి నారు దశలో ఉంది. కరెంట్ సరఫరాలో పదేపదే అంతరాయం కలగడం వల్ల పొలాలకు నీళ్లు సరిగా పారడంలేదు. కానీ కరెంటోళ్ల నిర్వాకంతో సాగునీటికి తిప్పలు తీరడంలేదు. బోర్లు, బావుల్లో ఉన్న కొద్దిపాటి నీటిని కరెంట్ సమస్యతో నీళ్లు అందక పొలాలు ఎండిపోతున్న అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# ఎల్దుర్తి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**-- పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి**
**-- జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్**






**మెదక్,జూన్,16,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)**
మంగళవారం ఎల్దుర్తి పోలీస్ స్టేషన్‌ను మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, సిబ్బంది విధుల నిర్వహణ, స్టేషన్ నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించే దిశగా ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, బీట్ వ్యవస్థ అమలు, నేరాల నివారణకు చేపడుతున్న చర్యలను సమీక్షించిన ఎస్పీ, స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా ప్రతిరోజూ వాహన తనిఖీలు నిర్వహించి, సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా ఎక్కువ కేసులను రాజీ ద్వారా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఐ కి సూచించారు. ప్రజలకు సత్వర న్యాయం అందించే దిశగా లోక్ అదాలత్‌ను సమర్థవంతంగా వినియోగించుకోవాలని పేర్కొన్నారు. అనంతరం పోలీసు సిబ్బందితో సమావేశమైన ఎస్పీ, విధుల నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలు, అవసరాలను తెలుసుకొని, ఏవైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. పోలీసు సిబ్బంది సంక్షేమానికి జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ వెంట సీఐ లు వెంకట రాజా గౌడ్, సందీప్ రెడ్డి, ఎస్సై రాజు, సిబ్బంది ఉన్నారు.

## జిల్లా లో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి 826.34 కోట్ల రూపాయల చెల్లింపులు

**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్,జూన్,16,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)**
మెదక్ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ చివరి అంకంలో ఉందని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.జిల్లా వ్యాప్తంగా ఈనాటికి 93,373 మంది రైతుల నుంచి 4,08,008,480 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని, అందులో 79,147 మంది రైతులకు 826.34 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో ప్రభుత్వం జమ చేసిందని ,జిల్లా వ్యాప్తంగా 473 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూసి వేశామన్నారు. రైతులు వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ధాన్యాన్ని చివరికింది వరకు కొనుగోలు చేస్తామని మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

## త్వరలో ముత్తంగిలో అంబేద్కర్ భవనం స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





**పటాన్‌చెరు, జూన్ 16: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
పటాన్‌చెరు నియోజకవర్గం ముత్తంగి గ్రామంలో అత్యాధునిక వసతులతో అంబేద్కర్ భవనాన్ని నిర్మించనున్నట్లు పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి (జీఎంఆర్) వెల్లడించారు. మంగళవారం ఆయన ముత్తంగి గ్రామంలో పర్యటించి, గ్రామ పరిధిలోని ఎంక చెరువు సమీపంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామస్తులందరి ఆమోదంతో 200 గజాల విస్తీర్ణంలో ఈ భవనాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని వర్గాల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధియే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. అన్ని వసతులతో కూడిన ఈ భవన నిర్మాణ పనులకు త్వరలోనే శంకుస్థాపన చేసి, పనులు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండీఏ డీఈ రామారావు, గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఉపేందర్, సీనియర్ నాయకులు శ్రీనివాస్, యాదయ్య, మేరాజ్ ఖాన్, శ్రీనివాస్ రెడ్డి, సందీప్, పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.

# అమీన్‌పూర్: నవ్య కాలనీ దారిలో జోరుగా అక్రమ షెడ్ల నిర్మాణం

- ◆ అధికారుల మౌనం వెనుక ఆంతర్యమేంటి?
- ◆ విజేత సూపర్ మార్కెట్ ఎదురుగా, నవ్య కాలనీ దారిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు

**అమీన్‌పూర్, జూన్ 16: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ జీహెచ్ఎంసీ పరిధిలో అనుమతులు లేని అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా అమీన్‌పూర్ నుండి నవ్య కాలనీకి వెళ్లే రహదారిలో, విజేత సూపర్ మార్కెట్ ఎదురుగా ఎటువంటి అనుమతులు లేకుండానే భారీగా అక్రమ షెడ్ల నిర్మాణం జరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం విమర్శలకు దారితీస్తోంది.





**ద్వంద్వ ప్రమాణాలు.. అధికారుల తీరుపై అనుమానాలు**
సామాన్యులు చిన్నపాటి రేకుల షెడ్ వేసుకున్నా వెంటనే రంగంలోకి దిగి కూల్చివేతలు చేసే టౌన్ ప్లానింగ్ అధికారులు, ఇప్పుడు ఇంత పెద్ద ఎత్తున షెడ్ల నిర్మాణాలు జరుగుతుంటే ఎందుకు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఒక సామాన్యుడికి ఒక న్యాయం, అక్రమ వ్యాపారాలకు మరో న్యాయమా? అంటూ మండిపడుతున్నారు. ఈ నిర్మాణాల వెనుక భారీగా ముడుపులు చేతు లు మారాయని, అందుకే అధికారులు మౌనంగా ఉండి అక్రమాలకు సహకరిస్తున్నారని స్థానికులు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు.

**గతంలో కూల్చివేతలు.. నేడు మౌనం!**
గతంలో జేసీబీలతో భారీ షెడ్లను కూల్చివేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు, ఇప్పుడు మాత్రం అంతా తెలిసినా మౌనంగా ఉండటంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిబంధనలను పక్కనబెట్టి, అక్రమ నిర్మాణాలకు కొమ్ముకాస్తున్న అధికారుల తీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధం**
ఈ అక్రమ షెడ్ల నిర్మాణంపై తక్షణమే టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించి, ఆ నిర్మాణాలను తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఒకవేళ స్థానిక అధికారులు ఇప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే, ఈ విషయాన్ని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని, అక్రమాలకు సహకరిస్తున్న అధికారుల బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరతామని వారు స్పష్టం చేశారు. అమీన్‌పూర్ జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ ఉన్నత అధికారులు తక్షణమే స్పందించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## క్యాన్సర్ తో బాలుడి పోరాటం .

**- స్నేహ హస్తం కోసం ఎదురుచూపు**

**పాపన్నపేట,జూన్,16,మెదక్ టుడే న్యూస్**
చిన్న పిల్లలకు జ్వరం వస్తేనే తల్లితండ్రులు బయపడుతారు లేదా జ్వరం తగ్గేందుకు వైద్యుడికి చూపిస్తారు. అదే మహమ్మారి వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉంటే అ కుటుంబ బాధ వర్ణణాతీతం. మెదక్ జిల్లాలో అరేండ్ల బాలుడు బ్లడ్ క్యాన్సర్ వ్యాధి బారిన పడడంతో అ కుటుంబానికి దిక్కు తోచని పరిస్థితి నెలకొంది. పాపన్న పేటకు చెందిన మంగళి సాయిబాబ - శోభ దంపతుల 6 ఏండ్ల కుమారుడు యువన్ను 2024 నుండి మహమ్మారి కాన్సర్ తో బాధపడుతున్నాడు. క్యాన్సర్ వ్యాధి వైద్యానికి గ్రామం నుండి



హైదరాబాద్ కు వెళ్ళాలి. అ కుటుంబ సభ్యులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆర్థిక,వైద్యానికి తోచినంత తగు సాయం చేసే దాతలు చరవాణి నెంబర్ 8096106545 కు ఫోన్ పే లేదా సంప్రదించాలని తల్లితండ్రులు వేడుకుంటున్నారు .

## హరిజన చెర్రి ప్రభుత్వ పాఠశాల భూమి ఆక్రమణ



**టేకులపల్లి, జూన్ 16 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాల భూమి ఆక్రమణకు గురవుతుండంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. టేకులపల్లి మండలంలోని రాంపురం పంచాయతీ హరిజన చెర్రి ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల భూమిని కొందరు తమదేనని క్రమంగా ఆక్రమించుకుంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామస్తుల కథనం ప్రకారం.. రాంపురం పంచాయతీ హరిజన చెర్రి ప్రాథమిక పాఠశాల దశాబ్దాలుగా విద్యా సేవలు అందిస్తూ వస్తోందని, కానీ కొందరు భూమి ప్రహరీ కూల్చివేసి కొద్దికొద్దిగా భూమిని ఆక్రమించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజుల క్రితం భూమిని ఆక్రమించి దున్నేశారని, అడ్డుచెప్తే పాఠశాల భూమి కుడా తమదేనని అంటున్నారని తెలిపారు. విషయం తెలుసుకున్న ఎంఈఓ జగన్ మంగళవారం స్థలాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు. పాఠశాల పక్కన ఉన్న భూమి యజమానులను పిలిపించి ఆదివారం గ్రామస్తులు, భూ యాజమానులను పూర్తి స్థాయి విచారణ నిర్వహిస్తామని తెలిపారు. రెవెన్యూ, విద్యాశాఖ అధికారులు జోక్యం చేసుకుని ఎప్పటి నుండో ఉన్న పాఠశాల భూమిని రక్షించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాంపురం పంచాయతీ సర్పంచ్ శివకృష్ణ, మాజీ ఎంపిటిసి భూక్య సరోజినీ, పాఠశాల హెచ్ఎం లక్ష్మణ్ పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణపై కాంగ్రెస్ బూత్ స్థాయి ఏజెంట్లకు ప్రత్యేక శిక్షణ

**- ప్రతి అర్హత కలిగిన ఓటును కాపాడుకోవడమే**





**లక్ష్యం: కాట శ్రీనివాస్ గౌడ్**

**పటాన్‌చెరు, జూన్ 16: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బాధ్యులు కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో, స్థానిక ఎస్‌వీఆర్ గార్డెన్స్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై బూత్ స్థాయి ఏజెంట్ల (బీఎల్ఏ) కోసం అవగాహన మరియు శిక్షణ సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పార్లమెంట్ సమన్వయకర్త ప్రీతమ్, అసెంబ్లీ సమన్వయకర్త దయాకర్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు మరియు తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన సంస్థ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ బాధ్యులు నీలం మధు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

**అప్రమత్తంగా వ్యవహరించాలి:**
ఈ సందర్భంగా ప్రీతమ్, దయాకర్‌లు పటాన్‌చెరు నియోజకవర్గంలోని బూత్ స్థాయి ఏజెంట్లకు ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ, పాటించాల్సిన విధివిధానాలు మరియు బాధ్యతలపై పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చారు. ఓటర్ల జాబితా ప్రజాస్వామ్య వ్యవస్థకు వెన్నెముక వంటిదని, అందువల్ల ప్రతి అర్హత కలిగిన వ్యక్తి ఓటరుగా నమోదు కావాలని వారు సూచించారు. బూత్ స్థాయి ఏజెంట్లు తమ పరిధిలో ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అర్హులైన ఎవరి ఓటు కూడా జాబితా నుండి తొలగించబడకుండా అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.

**నిరంతరం పర్యవేక్షణ:**
అర్హులైన ఓటర్ల నమోదు విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించకూడదని, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని నాయకులు దిశానిర్దేశం చేశారు. ఓటర్ల జాబితాలో తప్పులు లేకుండా చూడటం మరియు ఓటు హక్కును కాపాడుకోవడం ద్వారానే ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోగలమని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు,

# లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వర న్యాయం

**- రాజీయే రాజమార్గం.. మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి**

**- మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్**

**మెదక్,జూన్,16,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)**
ఈ నెల 20వ తేదీ శనివారం నిర్వహించనున్న రెండవ జాతీయ మెగా లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ కోరారు. లోక్ అదాలత్ ద్వారా రాజీ పడదగిన కేసులను పరస్పర అంగీకారంతో త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన వివాదాలు, కుటుంబ మరియు వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం కేసులు, చెక్ బౌన్స్ కేసులు తదితర అంశాల్లో ఇరువర్గాలు రాజీ




ద్వారా సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. చిన్న చిన్న వివాదాలను పెద్ద కక్షలుగా మార్చుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, ధనం వృథా చేసుకోవద్దని సూచించారు. "రాజీయే రాజమార్గం" అని పేర్కొంటూ, న్యాయశాఖ కల్పించిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకుని తమ వివాదాలకు శాశ్వత పరిష్కారం పొందాలని కోరారు. జిల్లాలోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది రాజీ పడదగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి అవగాహన కల్పిస్తారని తెలిపారు. తమ కేసుల్లో రాజీ కావాలనుకునే వారు సంబంధిత పోలీస్ అధికారులను సంప్రదించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు త్వరితగతిన న్యాయం అందుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్నేహపూర్వక వాతావరణంలో వివాదాలను ముగించుకోవాలని ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు విజ్ఞప్తి చేశారు.

# పోలీసు సిబ్బందికి ఉచిత ఆరోగ్య శిబిరం

**- పోలీసుల సంక్షేమమే లక్ష్యంగా హెల్త్ క్యాంప్**
**- ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం: జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్**






మెదక్,జూన్,16,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)
మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం ఆక్సిస్ బ్యాంక్ సహకారంతో యశోద హాస్పిటల్ వైద్య బృందం ఆధ్వర్యంలో పోలీసు అధికారులు, సిబ్బందికి ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో రక్తపోటు, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులతో పాటు పలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వైద్యులు ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన సూచనలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ మాట్లాడుతూ, ప్రజల భద్రత కోసం నిరంతరం విధులు నిర్వహించే పోలీసు సిబ్బంది తమ ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే విధులను సమర్థవంతంగా నిర్వహించి ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని పేర్కొన్నారు. ప్రతిరోజూ కనీసం 30 నిమిషాల పాటు వ్యాయామం చేయడం, పోషకాహారం తీసుకోవడం, తగినంత నీరు తాగడం, సరిపడా విశ్రాంతి తీసుకోవడం వంటి మంచి అలవాట్లు అలవరుచుకోవాలని సూచించారు. ధూమపానం, మద్యపానం వంటి హానికర అలవాట్లకు దూరంగా ఉండాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపా రు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా ఎంతో ముఖ్యమని ఎస్పీ పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఒత్తిడి, కుటుం బ బాధ్యతల వల్ల కలిగే మానసిక ఒత్తిడిని సానుకూలంగా ఎదుర్కోవాలని, అవసరమైతే సహచరులు, కుటుంబ సభ్యులు లేదా ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యలను పంచుకోవాలని సూచించారు. పోలీసు సిబ్బంది ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉంటేనే కుటుంబంతో పాటు శాఖకు కూడా మరింత సమర్థవంతమైన సేవలు అందించగలరని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శైలందర్, ఆక్సిస్ బ్యాంక్ ప్రతినిధులు, యశోద హాస్పిటల్ వైద్యులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# గీతంలో ప్రాజెక్టు అసోసియేట్ అవకాశం

**- పరిశోధనా ప్రాజెక్టు కింద దరఖాస్తులను ఆహ్వానిస్తున్న ప్రధాన పరిశోధకురాలు**



పటాన్ చెరు, జూన్ 16:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి
గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని స్కూల్ ఆఫ్ సైన్స్, అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఏఎన్ఆర్ఎఫ్) వారి అడ్వాన్స్ రీసెర్చ్ గ్రాంట్ (ఏఆర్జీ) పథకం ద్వారా నిధులు సమకూర్చే ఒక ప్రతిష్టాత్మక పరిశోధన ప్రాజెక్టు కింద ప్రాజెక్ట్ అసోసియేట్ పదవికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 'టమాటా మొక్కల వ్యాధికారకాలను ఎదుర్కోవడానికి నియంత్రిత శిలీంధ్రనాశక పంపిణీ కొరకు ప్రేరక-ప్రతిస్పందన జీవఅనుకరణ సిలికా-చిటోసాన్ నానో వాహకాలు' అనే శీర్షికతో ఈ పరిశోధన ప్రాజెక్టును చేపడుతున్నా మన్నారు. అధునాతన నానోటెక్నాలజీ ఆధారిత పరిష్కారాల ద్వారా మొక్కల వ్యాధుల నిర్వహణ కోసం వినూత్నమైన, సుస్థిరమైన పద్ధతులను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలియజేశారు. ఈ పరిశోధన ప్రాజెక్టు గీతం హైదరాబాదు ప్రాంగణంలో, ప్రధాన పరిశోధకురాలు డాక్టర్ టి.స్వరూప రాణి, సహ-ప్రధాన పరిశోధకురాలు డాక్టర్ గౌసియా బేగం పర్యవేక్షణలో నిర్వహించనున్నారు. మైక్రోబయాలజీ, బయోటెక్నాలజీ, వ్యవసాయ శాస్త్రాలు, బయోకెమిస్ట్రీ, నానోటెక్నాలజీ, లైఫ్ సైన్సెస్ లేదా సంబంధిత విభాగాలలో ఎమ్మెస్సీ డిగ్రీ ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని పేర్కొన్నారు. మొక్కల శిలీంధ్ర వ్యాధికారకాలను నిర్వహించడం, నానోమెటీరియల్ సంశ్లేషణ, లక్షణాల నిర్ధారణ, గ్రీన్ హౌస్ ప్రయోగాలు, మాలిక్యులర్ బయాలజీ టెక్నిక్ లలో అనుభవం ఉన్న దరఖాస్తుదారులకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ నియామకం ప్రారంభంలో ఒక ఏడాదికి ఉంటుందని, సంతృప్తికరమైన పనితీరు, ప్రాజెక్టు అవసరాలకు లోబడి, గరిష్ఠంగా మూడేళ్ల వరకు పొడిగించబడుతుందని స్పష్టీకరించారు. ఎంపికైన అభ్యర్థికి, తొలి ఏడాది నెలకు 30 వేల రూపాయల ఫెలోషిప్ తో పాటు ఇంటి అద్దె భత్యం (హెచ్ఆర్ఏ) లభిస్తుందన్నారు. సిలికా-చిటోసాన్ ఆధారిత నానో క్యారియర్ల అభివృద్ధి, లక్షణాల నిర్ధారణ, శిలీంధ్రనాశక ఫార్ములేషన్ అధ్యయనాలు, శిలీంధ్రనాశక సామర్థ్య మదింపు, వ్యాధికారక సంబంధిత పరిశోధనలు, వ్యాధి నియంత్రణ వ్యూహాల గ్రీన్ హౌస్ మూల్యాంకనంలో ప్రాజెక్టు అసోసియేట్ చురుకుగా పాల్గొనాల్సి ఉంటుందని వెల్లడించారు. ఆసక్తిగల అభ్యర్థులు ఇటీవలి బయోటా, వారి పరిశోధనా ఆసక్తులు, సంబంధిత అనుభవాన్ని వివరిస్తూ ఒక సంక్షిప్త లేఖతో పాటు విద్యా సర్టిఫికెట్ల నకళ్లను డాక్టర్ స్వరూప రాణి ఈమెయిల్ స్టిరూపపేగీతం. ఎడు కు, ఈనెల 22వే తేదీలోగా పంపాలని సూచించారు. ఎంపికైన అభ్యర్థులకు ఈమెయిల్ ద్వారా తెలియజేసి, ఆన్ లైన్ ఇంటర్వ్యూకు పిలుస్తారని తెలిపారు. మరిన్ని వివరాల కోసం ప్రధాన పరిశోధకురాలిని సంప్రదించాలని ఆ ప్రకటనలో సూచించారు.


# బీఆర్ఎస్ కుటుంబాలకు అండగా ఉంటాం: ఆదర్శ్ రెడ్డి





జిన్నారం, జూన్ 16:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి
పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి పార్టీ నాయకుల ఇళ్లను సందర్శించి పరామర్శించారు. గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని కాజిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ గడ్డె నర్సింహను కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిన్నారం మున్సిపాలిటీ జంగంపేట్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన బీఆర్ఎస్ నాయకులు శంకరయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అలాగే, ఇటీవల ప్రమాదానికి గురైన పార్టీ నాయకుడు మహేష్ యాదవ్ ఆరోగ్య పరిస్థితిని ఆరా తీసి, మెరుగైన వైద్యం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ కోసం పనిచేసే ప్రతి నాయకుడికి, కార్యకర్తకు బీఆర్ఎస్ కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉం టుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్, మాజీ జడ్పీటీసీ కోలన్ బాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, మండల మాజీ అధ్యక్షులు రాజేష్, కౌన్సిలర్ ప్రభాకర్ రెడ్డి, శివ, నరేందర్, నాగరాజు, శంకరప్ప, భీమారావు, శ్రీకాంత్ , కార్యకర్తలు పాల్గొన్నారు.

# కళానైపుణ్యానికి అద్దంపట్టేలా హుజూరాబాద్ రాతి విగ్రహాలు
## - విదేశాల నుంచి ఆర్డర్లు



ఒకప్పుడు రోళ్లు తయారుచేసి రోడ్డు పక్కన అమ్ముతూ జీవించేది ఆ కుటుంబం. ఆ స్థాయి నుంచి ప్రస్తుతం దేశ, విదేశాలకు రాతి విగ్రహాలను పంపేస్థాయికి ఎదిగింది. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లో తయారైన విగ్రహాలు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక సహా అమెరికా, ఆస్ట్రేలియా వంటి పలు దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. దేవతామూర్తులు, రాజకీయ నాయకులు, సామాన్యులు ఏ విగ్రహమైనా సరే జీవకళ ఉట్టిపడేలా తయారు చేస్తున్న హుజురాబాద్ శిల్పులపై ప్రత్యేక కథనం. విదేశాల నుంచి ఆర్డర్లు : జీవకళ ఉట్టిపడే మానవశిల్పాలు, కళానైపుణ్యానికి అద్దంపట్టే దేవతామూర్తులు, మహనీయుల విగ్రహాల తయారీకి కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పెట్టింది పేరు. హూజూరాబాద్‌కి చెందిన శ్రీనివాస్, సంపత్ సోదరులు రాతి విగ్రహాల తయారీలో తమదైన కళానైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ఒకప్పుడు రోడ్లపై రోళ్లు తయారు చేసుకొని బతికిన వారు కొన్నేళ్ల కిందట వరంగల్‌లో ములుగు రోడ్డులో రాతి విగ్రహాల తయారీలో మెళకువలు నేర్చుకున్నారు. శ్రీనివాస్ చిన్నప్పటి నుంచి అదే వృత్తిలో ఉన్నారు. తమ్ముడు సంపత్ చదువుకున్నా ఆ తర్వాత అన్నబాటలోనే నడిచాడు. 13 ఏళ్ల క్రితం వరంగల్ నుంచి సొంత గ్రామానికి వచ్చి రాతి విగ్రహాల తయారీ కేంద్రాన్ని ప్రారంభించారు. చిన్నస్థాయి నుంచి ప్రస్తుతం విదేశాల నుంచి విగ్రహాలకు ఆర్డర్లు పొందే స్థాయికి ఎదిగారు. 30 అడుగుల శివుని విగ్రహం తయారు : విగ్రహాల తయారీ కేంద్రంలో ఒక అడుగు నుంచి 30 అడుగుల వరకూ ఎలాంటి విగ్రహాలైనా తయారు చేస్తారు. విగ్రహాలకు అవసరమైన రాయిని పలు ప్రాంతాల నుంచి తీసుకొస్తారు. అనంతరం ఆ రాతిని తమ కేంద్రంలో శిల్పాలుగా మలుస్తారు. ఎత్తు, పనినిబట్టి విగ్రహానికి వసూలు చేస్తారు. వినాయకుడు, శివ లింగాలు, నంది, శివపార్వతులు, రాముడు, అంజనేయుడు, పోచమ్మ, పెద్దమ్మ, కాళీమాత, దుర్గామాత, సరస్వతి, పరశురాముడు, నవగ్రహాలు, సేవాలాల్, బొడ్రాయి లాంటివి విగ్రహాలు, ధ్వజస్తంబాలు వంటివి ఎక్కువగా తయారు చేస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లా సాలెవాడలో 30 అడుగుల శివుని విగ్రహం, గంగాపురం దత్తక్షేత్రంలో సరస్వతీ విగ్రహం లాంటి తమ పనితనానికి గీటురాళ్లని శిల్పి శ్రీనివాస్ చెబుతున్నారు. ప్లాస్టర్ అఫ్ ప్యారిస్, మైనం, సిమెంట్, మట్టి, లోహవిగ్రహాలు మార్కెట్లోకి అందుబాటులోకి వస్తున్నా అవి తాత్కాలికమే. రాతి విగ్రహాలు తరతరాలు చెక్కుచెదరకుండా నిలబడతాయని శ్రీనివాస్ సోదరులు చెబుతున్నారు. "ఈ రాతి విగ్రహం యుగాల తరబడి ఉంటుంది. డ్యామేజ్? అయ్యే సమస్యే ఉండదు. ఎందుకంటే ప్రస్తుతం చేస్తున్న దేవాలయాలు ఏ విధంగా ఉన్నాయి. అలా మేము చేసిన విగ్రహాలు కూడా అంతే. దీంతో కృష్ణశిల రాయిని చిలుకలూరిపేట, మాటురు, కోటప్పకొండ అనే క్వారీ నుంచి రాయిని తీసుకుంటాం. మహాబలి దగ్గర కంచి రాయి ఉంటుంది. అక్కడ నుంచి కూడా తెచ్చుకుంటాం. ఇక్కడ నేను ఏ విగ్రహాన్ని అయిన తయారు చేసి ఇస్తున్నాను. దాదాపు 30 అడుగుల వరకు చేయగలుగుతాం" - శ్రీనివాస్, విగ్రహాల శిల్పిఇతర రాష్ట్రాల వారికి ఉపాధి కల్పన : తాము నేర్చుకున్న కళతో అంచెలంచెలుగా ఎదగడమే కాకుండా పలువురికి ఉపాధి కల్పిస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణ చుట్టు పక్కల ప్రాంతాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు లాంటి రాష్ట్రాల నుంచి వచ్చిన శిల్పకారులు వారి వద్ద ఉపాధి పొందుతున్నారు. ఒక్కో విగ్రహానికి కొంత మొత్తం చొప్పున నెలకు రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు సంపాదించగలుగుతున్నామని కార్మికులు చెబుతున్నారు. తాము తయారు చేసిన విగ్రహాలు దేశ, విదేశాలకు ఎగుమతి కావడంపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఆధునికతతో అందమైన విగ్రహాలు : మంచి శిల్పకళా నైపుణ్యం ఉంటే రాతి విగ్రహాల తయారీలో భవిష్యత్తులో మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు ఆ శిల్పులు. ఒకప్పుడు చేత్తో, ఉలితో శిల్పాలను చెక్కేవారు. ప్రస్తుతం అధునిక టెక్నాలజీతో మరింత అందమైన శిల్పాలను తయారు చేయవచ్చని అంటున్నారు.

# ఉజ్జయిని మహంకాళి బోనాలు 2026
## - జాతర షెడ్యూల్ ఇదే!



**సికింద్రాబాద్ :** సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆషాడ మాస బోనాల జాతర షెడ్యూల్ ఖరారైంది. ఈ షెడ్యూల్‌ను ఆలయ ఛైర్మన్, అర్చకులు తెలంగాణ రవాణా శాఖమంత్రి పొన్నం ప్రభాకర్‌కు అందజేశారు. జులై 19న సాయంత్రం 4 గంటలకు అమ్మవారి ఎదుర్కోలు ఉంటుందని, ఆగస్టు 2న ఉదయం 4 గంటలకు ప్రధాన బోనాల ఉత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రకటించింది. ఆగస్టు 3న ఉదయం ఎనిమిదిన్నరకు రంగం తర్వాత పదిన్నరకు అమ్మవారి గజవాహన ఊరేగింపు జరగనున్నట్లు తెలిపారు. తెలంగాణ, పొరుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆలయ అర్చకులు మంత్రిని కోరారు. బోనాల జాతరకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి భరోసా ఇచ్చారు. తెలంగాణ బోనాలు : తెలంగాణాలో ఆషాడంలో జరిగే అతిపెద్ద పండుగ బోనాలు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా బోనాల నిలుస్తోంది. ఆషాడమాసంలో కొత్తగా వివాహమైన అమ్మాయి పుట్టింటికి వెళ్లడం మన ఆచారం. ఇదే నేపథ్యంలో నిత్య పెళ్లి కూతురు అయిన అమ్మవారు ప్రతి ఆషాడ మాసంలో తన పుట్టింటికి వస్తారని భక్తుల నమ్మకం. దీనిని దృష్టిలో ఉంచుకొని భక్తులు పండుగ రోజుల్లో అమ్మవారిని దర్శించుకొని కన్న కుమార్తె తమ ఇంటికి వస్తుందనే భావంతో భక్తి శ్రద్ధలతో బోనాల పేరిట నైవేద్యాన్ని సమర్పిస్తారు. సికింద్రాబాద్?లోని ఈ ఆలయం సుమారు 200 సంవత్సరాల క్రితం నాటిదని స్థానికుల విశ్వాసం. ఈ ఆలయంలో శక్తికి, అధిదేవత అయిన మహంకాళి అమ్మవారు కొలువై ఉంటారు. ఆలయ విశేషాలు - స్థల పురాణం : సికింద్రాబాద్?లోని ఈ ఉజ్జయిని మహాంకాళి ఆలయాన్ని 1815లో నిర్మించారు. సికింద్రాబాద్ పాత బోయిగూడ ప్రాంతానికి చెందిన సురటి అప్పయ్య బ్రిటిష్ ఆర్మీలో పనిచేసేవారు. ఆయన 1813 సంవత్సరంలో ఉద్యోగ రీత్యా మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినికి బదిలీ అయ్యారు. బదిలీ జరిగిన కొన్నిరోజుల్లోనే ఉజ్జయిని ప్రాంతంలో కలరా వ్యాధి వ్యాపించింది. దీంతో వేలాది మంది మరణించారు. అదే సమయంలో సైనికుడిగా చేస్తున్న అప్పయ్య సహోద్యోగులతో కలిసి ఉజ్జయినిలోని మహంకాళి ఆలయానికి వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆ ప్రాంతంలో కలరా మహమ్మారి బారినుంచి ప్రజలను కాపాడి, పరిస్థితులను చక్కబెడితే సికింద్రాబాద్?లో (లష్కర్?లో) ఆలయాన్ని నిర్మించి దానిలో అమ్మవారిని ప్రతిష్ఠిస్తానని మొక్కుకున్నారు. తగ్గుముఖం పట్టిన కలరా : తన బిడ్డలను ఎల్లవేళలా కాపాడే తల్లి కరుణ వల్ల కొన్ని రోజుల్లోనే ఆ ప్రాంతం సాధారణ స్థితికి చేరుకుంది. అక్కడ కలరా వ్యాధికి గురైన వారంతా కోలుకున్నారు. పరిస్థితులు కళ్లారా చూసిన అప్పయ్య అమ్మవారి దయవల్లే ఇదంతా జరిగిందని విశ్వసించారు. అప్పయ్య, అతని మిత్రులు 1815లో అక్కడి నుంచి సికింద్రాబాద్?కు వచ్చారు. తమ మొక్కుబడి గురించి కుటుంబ సభ్యులకు వివరించారు. మహంకాళికి తాత్కాలిక ఆలయం : కుటుంబ సభ్యులు, ఇరుగు పొరుగు వారితో కలిసి పాత బోయిగూడ బస్తీకి దూరంగా ఉండే ఖాళీ ప్రదేశంలో ప్రస్తుతం ఆలయం ఉన్న ప్రాంతంలో కట్టెలతో తయారు చేసిన మహంకాళి అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఉజ్జయిని మహంకాళిగా నామకరణం చేసి పూజలు ప్రారంభించారు. బావిలో మాణిక్యాల అమ్మవారి విగ్రహం : ఆలయ నిర్మాణం జరుగుతున్న సందర్భంగా జాతరకు తరలివచ్చే భక్తుల కోసం నీటి సౌకర్యం కల్పించేందుకు పక్కనే పాడుబడి ఉన్న బావిని పునరుద్ధరించారు. ఈ సమయంలో వారికి మాణిక్యాల అమ్మవారి ప్రతిమ లభించింది. ఆ ప్రతిమను మహంకాళి అమ్మవారి విగ్రహం పక్కనే ప్రతిష్ఠించి మాణిక్యాల అమ్మవారిగా నామకరణం చేశారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు ఆలయం దినదిన ప్రవర్ధమానమవుతూ తలమానికంగా నిలిచింది. అమ్మవారి ఆలయం ఎప్పుడు భక్తులతో కళకళలాడుతూ ఉంటుంది.

# అత్యవసర విభాగాల్లో వీల్?చైర్లే పడకలు
## - అరచేతిలో రోగుల ప్రాణాలు




**హైదరాబాద్:** నగరంలోని ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రుల్లోని అత్యవర విభాగాల వైఖరి మారడం లేదు. అత్యవసరంగా చికిత్స అందించాల్సిన గోల్డెన్? అవర్ సమయంలో జాప్యం ఏర్పడుతోంది. రోగులకు సరిపడా పడకలు లభించకపోవడంతో తీవ్ర అవస్థలు పడుతున్నారు. దీంతో తరచూ అరగంట, గంట వరకు పేషెంట్లు అంబులెన్స్?లోనే ఉండిపోవాల్సిన దుస్థితి నెలకొంటోంది. ఈ క్రమంలో వీల్? ఛైర్లు, స్ట్రెచర్లే పడకలుగా మారుతున్నాయి. తగిన ప్రణాళిక లోపించడంతో అత్యవసర వైద్యంలో అలసత్వం కనిపిస్తోంది. ఈ మేరకు ఆయా ప్రభుత్వ దవఖానాల దగ్గర ఈనాడు - ఈటీవీ భారత్? క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టింది. రోగి ఆర్థిక పరిస్థితిని చూసి : గాంధీ, నిమ్స్, ఉస్మానియా ఆసుపత్రుల్లోని అత్యవసర విభాగాల్లో పడకలకు తీవ్రంగా కొరత ఉంటోంది. ఐసీయూలోకి తీసుకెళ్లి ఎమర్జెన్సీ వెంటిలేటర్ ద్వారా చికిత్స అందించాల్సి ఉందంటే ఇక అంతే సంగతి. ఎమర్జెన్సీ బ్లాకుల్లోకి వచ్చే పేషెంట్లలో 50 శాతం వరకు పలు ప్రైవేట్ హాస్పిటళ్ల నుంచి రిఫర్? చేసినవారే ఉంటున్నారు. ప్రైవేట్? ఆసుపత్రులు పేషెంట్ల పేరిట ఉన్న ఇన్సూరెన్స్? పరిధి లేదా బిల్లులు చెల్లించడానికి చేతనయ్యేదాకా వైద్యం అందిస్తున్నారు. తీరా ఆ పరిస్థితి దాటిపోయాక నిమ్స్?కు గానీ, ఇతర ప్రభుత్వ దవఖానాలకు గానీ తరలించి చేతులు దులుపుకుంటున్నారు. ?రోగుల చావులు తమ ఖాతాలో పడతాయని! : ఇలాంటి ప్రైవేట్ హాస్పిటళ్ల వ్యవహారం గతంలో వైద్య ఆరోగ్య శాఖకు తెలియడంతో తీవ్రంగా స్పందించింది. రోగి ఆర్థిక స్థితి ఆధారంగా మధ్యలో చికిత్సను నిలిపివేసి, ప్రభుత్వ ఆసుపత్రులకు పంపించే వాటి పట్ల కఠిన చర్యలు అమలు చేస్తామని అధికారులు హెచ్చరించారు. అయితే, దీనికి సంబంధించిన కార్యాచరణ మాత్రం నేటికీ ప్రారంభించలేదు. దీంతో ప్రైవేటు దవాఖానాలు ఇప్పటికీ అదే తీరు కొనసాగిస్తున్నాయి. అయితే, విషమంగా ఉన్న రోగులు చనిపోతే, ఆ లెక్కలు ఆయా హాస్పిటళ్ల ఖాతాలో పడతాయి. ఈ ఉద్దేశంతోనే పలక్?లోకి చేర్చి, చికిత్స పూర్తయిన తర్వాత ఆయా విభాగాలకు గంట, రెండు గంటల వ్యవధిలో తరలించాలి. రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్?(ఆర్?ఎంఓ)లు క్షేత్ర స్థాయిలో ఈ బాధ్యతలు నిర్వర్తించాలి. అత్యవసర విభాగానికి సంబంధించి నిమ్స్?లో 100 పడకలు, ఉస్మానియాలో 50, గాంధీలోనూ 50 పడకలు ఉన్నాయి. ఇందులో 10 నుంచి 20 శాతం పడకలను కొత్తగా వచ్చే పేషెంట్ల కోసం ఖాళీగా ఉంచుకోవాలి. కానీ, ఇలా జరగడం లేదు. పలుమార్లు 24 నుంచి 48 గంటల వరకు రోగులు ఈ పడకల్లోనే ఉండిపోతున్నారు. గుండెపోటు, పక్షవాతం వంటి ఎమర్జెన్సీ కేసులకు కూడా చికిత్స అందించడానికి జాప్యం జరుగుతోంది. ఈ తరహా కేసుల్లో ప్రతి క్షణం ఎంతో కీలకం. ఏ మాత్రం ఆలస్యమైనా ప్రాణాలకే ప్రమాదం. ఆయా ఆసుపత్రుల్లో వెలుగు చూసిన సమస్యలునిమ్స్ హాస్పిటల్?లోని అత్యవసర విభాగంలో 100 పడకలు ఉన్నాయి. అయినా అవి ఎటూ చాలడం లేదు. పడక కోసం 2 నుంచి 3 గంటలు నిరీక్షించాల్సిన పరిస్థితి. మరో దారిలేక స్ట్రెచర్‌పైనే రోగులకు చికిత్సలు అందిస్తున్నారు. గుండెలో నొప్పితో పాటు ఇతర సమస్యలతో గాంధీ ఆసుపత్రికి తీసుకొచ్చిన ఓ పేషెంట్?కు అత్యవసర విభాగంలో చికిత్స అందించేందుకు పడకలు లేకపోవడంతో వీల్ ఛైర్‌పైనే వైద్యం అందించారు. మరో రోగి సైతం పడక కోసం వీల్‌ఛైర్‌పైనే నిరీక్షిస్తూ కనిపించారు. ఇద్దరు రోగులు కాళ్లు విరిగి ఉస్మానియా ఆసుపత్రిలోని అత్యవసర విభాగంలో చేరారు. పడకలు లేకపోవడంతో స్ట్రెచర్?పైనే పడుకోబెట్టారు. ఇద్దరు పేషెంట్లకు ఒకే స్టాండును మధ్యలో ఉంచి సెలైన్లు ఎక్కించారు. రెండు గంటలయినా వారికి పడకలు దొరకలేదు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..